RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 287 | శనివారం, మార్చి 28 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram, Guntur, Nellor, Ongole, kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

# తెలంగాణలో సజావుగా పెట్రోల్ సరఫరా..

## బ్లాక్ మార్కెట్ నిరోధానికి నోడల్ అధికారులు

హైదరాబాద్: పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో గ్యాస్, పెట్రోల్ సంక్షోభం తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎస్ ఆధ్వర్యంలోని కమిటీ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని ప్రధానమంత్రి మోదీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. 33 జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలు.. బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్లు సీఎం తెలిపారు. ప్రాధాన్య క్రమంలో ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పంపుతున్నట్లు సీఎం వెల్లడించారు.ఎట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించి, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ప్రతి బంక్‌లో స్టాక్ ఎంత ఉంది.. ఎంత వినియోగిస్తున్నారనే దానిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని సీఎం తెలిపారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుందని.. ప్రస్తుతం 1,88,210 కిలో లీటర్ల నిల్వలు ఉన్నాయని సీఎం వివరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగించేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు.ఇకపై అన్నీ ఈవీ బస్సులే..తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు, చమురు, గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని.. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెంచుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో ఈవీలపై వంద శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించామని ప్రధానికి సీఎం వివరించారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకోసిస్టమ్ ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పీఎం మోదీ దృష్టికి తీసుకెళ్లారు.హైదరాబాద్ నగరంలో 1.20 లక్షకుపైగా ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రోఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఇక ముందు అన్ని ఈవీ బస్సులనే వినియోగించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి పాల్గొన్నారు.




# తెలంగాణలో కొత్త అసెంబ్లీ సీట్లు ఇవే కలిసొచ్చేది ఆ పార్టీకే

హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు. లోక్ సభ - అసెంబ్లీ స్థానాల పునర్విభజన రాష్ట్ర రాజ కీయ స్వరూపాన్నే మార్చేస్తోంది. కేంద్ర తాజా నిర్ణ యం సంచలనంగా మారుతోంది. ప్రస్తుతం రాష్ట్రం లో ఉన్న ఎంపీ- ఎమ్మెల్యే స్థానాలు భారీ గా పెరగనున్నాయి. ప్రతీ జిల్లాలో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ స్థానాలు 50 శాతం మేర పెంచేందుకు రంగం సిద్ధమైంది. కొత్త నియోజకవర్గాల పైనా దాదాపు స్పష్టత వస్తోంది. అయితే, రాజకీయంగా కలిసొచ్చే లెక్కలు మాత్రం ఆసక్తి కరంగా ఉన్నాయి.తెలంగాణలో ఎన్నికలు 2028 కాదు. 2029 లోనే జరిగే అవకాశాలు ఉన్నాయి. కేంద్రం తాజాగా ఎంపీ- ఎమ్మెల్యే స్థానాలు 50 శాతం మేర పెంచుతూ... మహిళా రిజర్వేషన్ అమలు దిశగా కసరత్తు వేగవంతం చేసింది. అందులో భాగంగా తెలంగాణలో ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనున్నాయి. తెలంగాణలో ఉన్న 119



అసెంబ్లీ స్థానాలు మరో 60 పెరిగి 179కి చేరుకునే అవకాశం

ఉంది. అలాగే, 17 గా ఉన్న లోక్‌సభ స్థానాలు 26కు పెరగనున్నాయి. జిల్లాల వారీగానూ పెరిగే సీట్ల పైన లెక్క స్పష్టత వచ్చి ంది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 22 స్థానాలు పెరగనున్నాయి. హైదరాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 15 ఇక 22 కానున్నాయి. అదే విధంగా మేడ్చల్ పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలు రానున్నాయి. రంగారెడ్డిలోనూ 13 అసెంబ్లీ స్థానాలు అయ్యే అవకాశం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ మూడు కార్పోరేషన్లుగా విభజన చేయటంతో.. ఇప్పుడు రాష్ట్రంలో అధికంగా అసెంబ్లీ స్థానాలు ఈ మూడు కార్పోరేషన్ల పరిధిలోనే పెరగటం ఖాయంగా కనిపిస్తోందిఇక, కొత్తగా ఏర్పాటయ్యే అసెంబ్లీ స్థానాలుగా బంజా రాహిల్స్, గచ్చిబౌలి, మియాపూర్, హియాయత్ నగర్, శంషాబాద్, చందానగర్, నార్సింగి, బాచుపల్లి, కాప్రా, బోడుప్పల్, కీసర, బాలానగర్ కొత్త నియోజకవర్గాలుగా ఏర్పాటు ఖావటం ఖాయంగా చెబుతున్నారు.

# కవిత కొత్త పార్టీ..

## 'సర్వోదయ తెలంగాణ సాధన'



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర రాజకీయ యవనికపై మరో రాజకీయ శక్తి ఉద్భవించబోతోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీ గురించి కీలక ప్రకటన చేశారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆమె ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. 'సర్వోదయ తెలంగాణ' సాధనే ధ్యేయంగా ఈ కొత్త ప్రయాణం మొదలవుతుందని ఆమె స్పష్టం చేశారు.వచ్చే ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని 'అధ్వయ కన్వెన్షన్‌లో' జరగబోయే భారీ బహిరంగ సభలో పార్టీ పేరును, జెండాను అధికారికంగా ప్రకటించనున్నట్లు కవిత తెలిపారు. ఆ రోజు అత్యంత బలమైన ముహూర్తం ఉందని, ఆ వేదిక నుంచే రాబోయే రాజకీయ కార్యాచరణను వెల్లడిస్తామని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పన్నెండేళ్లు దాటినా, మనం ఆశించిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' సంపూర్ణంగా సాకారం కాలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# నా... మాట!

రాజకీయ నిర్ణయాలతోనే ప్రజల తలరాతలు మారుతాయి..
ఎన్నికల్లో ప్రకటించిన హామీలను నిలబెట్టుకుంటేనే రేపటి సమాజంలో ఆయా ప్రభుత్వాలు మనుగడ సాగిస్తాయి.. నాయకులు అయ్యే అవకాశం అందరికి రాదు..
వచ్చినఅవకాశలను సద్వినియోగం చేసుకున్నోళ్లే
నిజమైన నాయకులు అవుతారు..
అధికారాన్ని అడ్డం పెట్టుకోని అవినీతికీ పాల్పడే నేతల,దోపిడీని అరికడితే చాలు..
రాష్ట్రాలు అభివృద్ధి పథంలో కోత్త పూంతలు తొక్కుతాయి..
ప్రజాసొమ్య విలువలు మనుగడలోకి వస్తాయి..
బడుగు,బలహీన వర్గాల పక్షాన నీల్చోని,
పేదప్రజల బాగోగులను అరా తీసినవాడే నికార్సనా నాయకుడు అవుతాడు..
ప్రజల మనస్సు గెలుచుకున్నా మచ్చలేని
మహా నాయకుడు అవుతాడు.. ఎప్పటికి జనం గుండెల్లో నిలిచిపోతాడు..
భావితరాలకు ఆదర్శప్రాయుడై,
రేపటి చరిత్ర పుస్తకాల్లో చెక్కుచేదరిని సంతకమై నీలుస్తాడు..

పెద్దపల్లి రాజన్న.. : 9848174314

## విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన యువతీ యువకులకు

జర్నలిస్టుగా పనిచేసేందుకు గొప్ప సదవకాశం

హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

నూతన ఒరవడి, సంచలన కథనాలతో మీ ముందుకు దూసుకొస్తున్న "హైదరాబాద్ ఎస్టేట్ దినపత్రిక" కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు డివిజన్ల స్థాయిల్లో పనిచేయుటకు ఇన్ ఛార్జీలు, విలేకరులు కాలెను

hyderabadestatetelugudaily999@gmail.com

Cell : 9951693876, 9848456534 ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ.

# యుద్ధానికి 10 రోజులు బ్రేక్

## ట్రంప్ సంచలన నిర్ణయం

అమెరికా :మధ్యప్రాచ్యంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న భీకర యుద్ధ వాతావరణంలో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ఇరాన్‌లోని ఇంధన, చమురు క్షేత్రాలే లక్ష్యంగా అమెరికా జరుపుతున్న దాడులను 10 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ ప్రభుత్వం స్వయంగా చేసిన విజ్ఞప్తిని మన్నిస్తూ.. దౌత్యపరమైన చర్చలకు అవకాశం కల్పించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కొంత మేర తగ్గనున్నట్లు అంచనాలు నెలకొంటున్నాయి.ట్రంప్ ప్రకటనఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్




సోషల్' ద్వారా ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించారు. "ఇరాన్ ప్రభుత్వం కోరినట్లుగా.. వారి ఇంధన వనరులను ధ్వంసం చేసే చర్యలను వాయిదా వేస్తున్నాను. ఈ గడువు ఏప్రిల్ 6, 2026 (సోమవారం) రాత్రి 8 గంటల వరకు అమల్లో ఉంటుంది" అని ట్రంప్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న చర్చలు చాలా సానుకూల వాతావరణంలో సాగుతున్నట్లు.. దీని వల్ల మంచి ఫలితాలు వస్తాయని డొనాల్డ్ ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.గత కొన్ని వారాలుగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే లక్ష్యంగా ఆ దేశ చమురు నిల్వలపై విరుచుకుపడుతున్నాయి. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, చేసింది.

# ఏపీ విద్యార్థులకు సర్కార్ గుడ్ న్యూస్.. దేశంలో తొలిసారి..

అమరావతి, మార్చి 27:ఏపీలో విద్యార్థులకు ప్రభుత్వం ఇవాళ మరో శుభవార్త చెప్పింది. కౌమార దశలో ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిజిటల్ హెల్త్ పోర్టల్ ను ప్రారంభించింది . ఆరోగ్య సంరక్షణ, శారీరక మార్పులు, మానసిక వికాసం, హెచ్ఐవీ వంటి అంశాలపై ఈ పోర్టల్ లో సమాచారం పొందుపరిచింది. ఇందులోనే ఈ-లెర్నింగ్ ద్వారా నేర్చుకోవడానికి వీలుగా పలు అంశాల్ని అందు బాటులో ఉంచారు. ఏపీఎస్ హెచ్ డబ్ల్యూపీ' పేరుతో పోర్టల్ రూపొందించినట్లు వైద్యమంత్రి వెల్లడించారు.

దేశంలోనే తొలిసారిగా 13-19 ఏళ్ల మధ్య ఉన్న కౌమార విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'ఆంధ్రప్రదేశ్ స్కూలు హెల్వెల్నెస్ ప్రోగ్రాం' కింద డిజిటల్ పోర్టల్ ను తయారుచేశారు. వైద్య సేవల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్న ప్రభుత్వం తాజాగా ప్రివెన్షన్ విధానంలో విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యం, వ్యసనాల దుష్ప్రభావాలు మానసిక ఉల్లాసం, మంచి పద్ధతులు తెలుసుకునేలా అత్యాధునిక సాంకేతి పరిజ్ఞానంతో ఈ వెబ్ సైట్ రూపొందించింది.

ఇందులో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండడం, లింగ సమానత్వం,



హెచ్ఐవీ, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండటం, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాల సురక్షిత వినియోగం వంటి అంశాలపై సెల్ఫ్ లెర్నింగ్ లో నేర్చుకునేలా 'ఏపీఎస్ హెచ్ డబ్ల్యూపీ' కొత్త పోర్టల్ ను అందుబాటులోనికి తెచ్చినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర కిశోర ఆరోగ్య కార్యక్రమంలి కింద 'డిజిటల్ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్' కింద రూపొందించిన ఈ పోర్టల్ ప్రాధాన్యం గురించి విద్యార్థులకు వివరించేలా స్కూల్స్, కాలేజీల్లో ఉపాధ్యాయులు, లెక్చరర్లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ వెబ్ సైట్ లలో విద్యార్థులందరికీ ఉపయోగపడేలా 11 ప్రధాన అంశాల సమాచారం ఉంది. ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యం, మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత సంబంధాలు ఎలా ఉండాలి? నైతిక విలువలు-ప్రాధాన్యం, పౌష్టికాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, ఇతర అంశాల గురించి 15 నిమిషాలలోపు ఉండేలా వీడియోలను తెలుగు, ఆంగ్ల భాషల్లో ఉంచారు. విద్యార్థులు పరస్పరం మాట్లాడుకుంటే ఎలా ఉంటుందో అలా వివిధ అంశాలపై వీడియో పాఠాలను రూపొందించారు. ఉదాహరణకు బాలికల రుతుక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత, మత్తు పదార్థాల వాడకంతో వచ్చే ఆరోగ్య క్షీణత గురించి వీడియో పాఠాల్లో పేర్కొన్నారు. అలాగే మితిమీరిపోతున్న సోషల్ మీడియా ప్రభావంవల్ల ఎటువంటి కష్టాలు, నష్టాలు ఎదురవుతాయో తెలిపే విధంగా వీడియో పాఠాలు పోర్టలులో ఉన్నాయి.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కర్ణం గూడ

**- దైవ అనుగ్రహంతో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం**

**- సీతారాముల కళ్యాణానికి పుస్తెమెట్టలు సమర్పించిన గ్రామ సర్పంచ్ ఓగేటి తిరుమల్ రెడ్డి**





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్ణం గూడ గ్రామంలో సీతారాముల దివ్య కల్యాణోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. "శ్రీరామ జయం" నినాదాలతో మార్మోగిన గ్రామం మొత్తం ఆధ్యాత్మిక పరిమళంతో నిండిపోయింది. సీతారాముల దివ్య దర్శనం పొందేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై, స్వామివారి కృపాకటాక్షం పొందారు .దేవాలయం ప్రాంగణం పుష్పాలంకరణలతో అలంకరించబడి, వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు హారతులు ఇస్తూ, "సీతారాముల కటాక్షం మన అందరికీ కలగాలి" అని ప్రార్థించారు. ఈ దివ్య వేడుక గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒంగేటి తిరుమల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎంపల్ల రవీందర్ రెడ్డి, కార్యనిర్వహకులు ఎంపల్ల మాధవి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు పడాల ధనలక్ష్మి, నల్లబోలు కీర్తి, జిట్టా శ్రీనివాస్ రెడ్డి, పండల దేవేందర్ గౌడ్, పండాల రాజు గౌడ్, ఎంపల్ల మహిపాల్ రెడ్డి, దేరంగుల సంధ్య తదితరులు భక్తి భావంతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒంగేటి తిరుమల్ రెడ్డి సీతారాముల వారికి సుమారు రూ.25 వేల విలువైన పుస్తె మెట్టలను భక్తి పూర్వకంగా సమర్పించారు. ఉప సర్పంచ్ ఎంపల్ల రవీందర్ రెడ్డి స్వామివారికి రూ.10 వేల రూపాయలను కట్నంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. రాముడు ఉన్న చోటే ధర్మం, శాంతి, సౌఖ్యం ఉంటాయి" అనే నమ్మకంతో గ్రామ ప్రజలు ఈ మహోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. సీతారాముల దివ్య ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరూ ప్రార్థించారు.ఈ దివ్య కల్యాణోత్సవం గ్రామంలో ఐక్యత, భక్తి, సంప్రదాయాల ప్రతీకగా నిలిచి, భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా మిగిలింది

# ఇబ్రహీంపట్నంలో విషాదం గురునానక్ కాలేజీ విద్యార్థి బలవన్మరణం



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:- ఇబ్రహీంపట్నం ప్రాంతంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కందిమల్ల సాయి (20) తన హాస్టల్ గదిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో కాలేజీ పరిసరాల్లో విషాద వాతావరణం నెలకొంది.సాయి నల్లగొండ జిల్లా నందిగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం ఆయన గురునానక్ కాలేజీలో ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్) రెండవ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం రాత్రి హాస్టల్ గదిలో ఆయన స్పందించకపోవడంతో సహ విద్యార్థులు నిర్వాహకులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ప్రాథమిక సమాచారం మేరకు ఇది అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసిన పోలీసులు, అసలు కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు. విద్యార్థి మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విద్యార్థి మృతి వెనుక ఉన్న కారణాలను వెలికితీసేందుకు అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# రామనామ స్మరణలో రాజన్న సిరిసిల్ల భక్తి మార్గంలో కేటీఆర్ అడుగులు

**- ధర్మో రక్షతి రక్షితః శ్రీరాముని ఆశీస్సులతో సిరిసిల్లలో కేటీఆర్ పూజలు**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:- శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పలు ప్రసిద్ధ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జిల్లాలోని వివిధ దేవాలయాల్లో స్వామివారికి అర్చనలు, హోమాలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన సందర్భంగా కేటీఆర్ భక్తి పరవశంతో పాల్గొని స్వామివారి కృపను కోరుకున్నారు. ఆలయ ప్రాంగణాల్లో, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,"శ్రీరాముడు మనకు ధర్మం, నిజాయితీ, నిబద్ధతల ప్రతిరూపం. ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటాయి" అని అన్నారు. అలాగే "రాముని ఆశీస్సులు ప్రతి ఇంటికి శాంతి, సౌఖ్యం తీసుకురావాలని కోరుకుంటున్నాను" అని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి శ్రీరాముని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కేటీఆర్ ఆలయ సందర్శనతో జిల్లాలో ఉత్సాహం మరింత పెరిగింది. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఆయన సాగిన ఈ ఆధ్యాత్మిక పర్యటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# తొర్రూరు రంగనాయక స్వామి ఆలయంలో వైభవంగా శ్రీరామ నవమి ఉత్సవాలు

**- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి భక్తిశ్రద్ధలతో సీతారాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు**





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కుటుంబ సమేతంగా తొర్రూరు డివిజన్‌లోని ప్రసిద్ధ రంగనాయక స్వామి ఆలయాన్ని దర్శించి, ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

"ధర్మో రక్షతి రక్షితః" అనే దైవ వాక్యాన్ని స్మరించుకుంటూ ఎమ్మెల్యే గారు భక్తి భావంతో స్వామివారిని సేవించారు. "శ్రీరాముడు సత్యానికి, ధర్మానికి ప్రతీక. ఆయన ఆశీస్సులు ప్రజలందరికీ శాంతి, సుభిక్షం తీసుకురావాలి" అని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి భక్తి సేవలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి కూడా కుటుంబ సమేతంగా హాజరై, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సీతారాముల కల్యాణాన్ని తిలకించడం జన్మ సార్థకతను ఇస్తుంది. 'శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే' అని జపించడం ద్వారా మనస్సుకు శాంతి లభిస్తుంది" అని భక్తులకు సందేశమిచ్చారు.అలాగే మల్‌రెడ్డి యాదిరెడ్డి, ఆలయ చైర్మన్ అనిల్ రెడ్డి. తదితర ప్రముఖులు కుటుంబ సమేతంగా ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ వేదికపై సీతారాముల కళ్యాణం అద్భు తంగా నిర్వహించబడగా, వేద మంత్రాల మధ్య భక్తులు "జై శ్రీరాం" నినాదాలతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని పుణ్యఫలాన్ని పొందారు. "శ్రీరాముని అనుగ్రహం ఉంటే అసాధ్యం ఏదీ లేదు" అనే విశ్వాసంతో ప్రజలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం విశేషం. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మరింత వైభవంగా, భక్తి పరవశంగా సాగింది.

# డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికిచేర్చాలి

**- తుంగతుర్తి సి ఐ నరసింహారావు**




హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి) :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మద్దిరాల పోలీసులు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, స్థానిక ప్రజలకు,వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాల పట్ల, ప్రయాణికుల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సి ఐ నరసింహారావు హాజరై మాట్లాడారు ప్రయాణికులను సురక్షితంగా గమనించడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో నిదానంగా నడపాలని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించవద్దు అని తెలిపినారు. వాహనాలలో ప్రయాణికులు ఏవైనా వస్తువులు మర్చిపోతే బాధ్యతగా వారికి అందజేయాలని లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని. ప్రయాణికులతో మర్యాదగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత పట్ల ఎదుటివారికి అవగాహన కల్పించడంలో బాధ్యతగా ఉండాలని కోరారు. ఎస్ఐ వీరన్న మాట్లాడుతూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ సురక్షితంగా గమ్యం చేరాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో నియమ నిబంధనలు పాటించనట్లయితే కేసులు నమోదయితాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపట్నంలో శ్రీరామనవమి వైభవం సీతారాముల దివ్య కళ్యాణంతో ఆధ్యాత్మిక మధురిమ



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-ఇబ్రహీంపట్నం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. పట్టణంలోని ఈశ్వర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం అపూర్వ వైభవంతో, భక్తి పారవశ్యంతో జరిగింది. ఈ సందర్భంగా ఆలయం పండుగ వాతావరణాన్ని సంతరించుకుని, వెలుగులతో, పూలతో, మంగళ వాద్యాలతో దివ్య క్షేత్రంలా మారింది. పట్టణంతో పాటు సమీప గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణ వేడుక ప్రారంభం కాగానే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ సీతారాముల దివ్య వివాహాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, ప్రతి ఘట్టం భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది.

ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సూరమోని సత్యనారాయణ దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు ఆలయ సంప్రదాయాలపై తమ భక్తిని వ్యక్తం చేస్తూ, ఈ పుణ్య వేడుకలో భాగస్వామ్యం కావడం తమ అదృష్టంగా భావించామని తెలిపారు. కళ్యాణ మహోత్సవం జరుగుతున్న సమయంలో భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయాన్ని మార్మోగించారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు అన్న తేడా లేకుండా అందరూ భక్తి భావంతో పాల్గొనడం విశేషంగా కనిపించింది. కళ్యాణ ఘట్టంలో మంగళసూత్ర ధారణ, తాళంబ్రాలు వంటి కార్యక్రమాలు విశేష ఆకర్షణగా నిలిచాయి.

వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ నుంచి ఆలయ పరిసరాల్లో భద్రత వరకు ప్రత్యేక చర్యలు తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షించారు.కార్యక్రమం అనంతరం అన్నదానాన్ని ఘనంగా నిర్వహించి వేలాది మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

# కన్నుల పండుగగా రాములోరి కల్యాణం



హైదరాబాద్ స్టేట్ మద్దిరాల (ప్రతినిధి) :శ్రీరామనామ స్మరణతో మారుమోగిన మద్దిరాల మండల కేంద్రంలోని సీతా రామ చంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు కన్నుల పండుగ అంగరంగ వైభవంగా వేద పండితులు ఆమంచి అనంతరామశాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక మండపంపై పట్టు వస్త్రాలతో అలంకరించి వేదమంత్రాలు నడుమ వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ ప్రతి ఏట నిర్వహించే శ్రీరామనవమికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా గుడికి వస్తురూపేనా ధన రూపేనా సహాయం చేయాలని వారు భక్తులను కోరారు.ఈ సందర్భంగా భక్తులు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో హొరెత్తించారు. కళ్యాణం అనంతరం భక్తులు పెద్ద ఎత్తున స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామివారి కృప పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో 29న భారీ స్థాయిలో ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలు

**- డిప్యూటీ డైరెక్టర్ జిల్లా వయోజన విద్యాశాఖ రంగారెడ్డి జిల్లా కే. అనిత**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-రంగారెడ్డి జిల్లా, వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) రంగా రెడ్డి జిల్లా మరియు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో ఈ నెల 29న ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం అంచనా పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ కే. అనిత తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గత ఏడాది అక్టోబర్ నుండి అక్షర కేంద్రాల్లో చదువు నేర్చుకుంటున్న అభ్యాసకులకు ఈ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి, పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 38,869 మంది అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరుకానున్న నేపథ్యంలో, వారు తప్పనిసరిగా పరీక్షలకు హాజరు కావాలని ఆమె పిలుపునిచ్చారు. పరీక్షకు హాజరయ్యే అభ్యాసకులు తమ గ్రామాల్లోని స్వయం ఉపాధి గ్రామీణ మహిళా సంఘాల సిబ్బందిని సంప్రదించి ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభ్యాసకుల జాబితాలు సిద్ధం చేయడం, మృదుల ప్రతులు (సాఫ్ట్ కాపీలు) తయారు చేయడం, నమోదు ప్రక్రియ పూర్తి చేయడం, పరీక్షా కేంద్రాలను గుర్తించడం వంటి చర్యలను తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే, నమోదు చేసిన ప్రతి అభ్యాసకుడు పరీక్షకు హాజరయ్యేలా చూడాలని, పరీక్ష నిర్వ ఽణలో పర్యవేక్షకులతో సమన్వయం పాటించాలని సూచించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

## భద్రాచలంలో శ్రీ సీతారాముల తిరుకల్యాణ వైభవం

- రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి పట్టువస్త్రాల సమర్పణ
- 351 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-తెలంగాణలో ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు. మిథిలా స్టేడియంలో నిర్వహించిన ఈ తిరుకల్యాణ మహోత్సవానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, అశేష భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం విస్తరణ కోసం తొలి దశలో ?351 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఇందులో 180 కోట్లతో ఆలయ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, 96 కోట్లతో ఆలయ పరిసరాల అభివృద్ధి, ?75 కోట్లతో గోదావరి ఘాట్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ మహోత్సవం భక్తి, వైభవం, ఆధ్యాత్మికత కలగలిపిన పండుగలా మారి భక్తులను పరవశింపజేసింది. "శ్రీరాముడి కృప ఉండగా సకల శుభాలు కలుగును" అనే భావనతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు

## ఎల్బీనగర్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుక లలో జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, జిక్కిడి సత్యతేజారెడ్డిపాల్గొని పూజలు నిర్వహించారు శ్రీరామనవమి వేడుకలు జరిగిన



ఎల్. బి నగర్ :నియోజకవర్గంలోని పలు డివిజన్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన
శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న
టిపిసిసి ప్రతినిధి శ్రీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు...
మరియు శ్రీ జక్కిడి సత్య తేజ రెడ్డి గారు...

- ఫతుల్లా గూడ 58 సర్వేనెంబర్ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం
- వీకర్ సెక్షన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్
- మన్సురాబాద్ ఓల్డ్ విలేజ్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం
- సాయి సప్తగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్
- జడ్జెస్ కాలనీ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్
- చిత్ర సీమ కాలనీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం
- గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్
- శ్రీరామ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్
- శ్రీ బీరప్ప గుడి దేవాలయం
- సరస్వతి నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం
- శ్రీ సరస్వతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్
- మధుర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్
- భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్
- సెంట్రల్ బ్యాంక్ కాలనీ శ్రీ శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయం

లిల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని ఆ సీతారాముల వారి కరుణ కటాక్షలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు

## నేత్రపర్వంగా... యాత్ర గర్వంగా...శ్రీరామ శోభాయాత్ర

### బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు



హైదరాబాద్, మార్చి 27: జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్.. అంటూ భక్తుల నినాదాలతో శుక్రవారం భాగ్యనగరం మార్మోగింది. ఇటు సీతారాముల కల్యాణోత్సవం.. అటు శోభా యాత్ర ఉత్సాహం.. వెరసీ... శ్రీరామ నామ స్మరణతో నగరం అంతా మైమరిచి పోయింది. శ్రీరామనవమి వేడుకలు గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలో కన్నుల పం డువగా జరిగాయి. రామాలయాలు భక్తులతో కిటకిటల ాడాయి. జానకీ రాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామ్ బాగ్ ఆలయం నుంచి భారీ బందోబస్తు మధ్య ప్రారంభమైన శ్రీరామ నవమి శోభాయాత్ర ఆద్యంతం భక్తులను అలరించింది. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు నేతృత్వంలో పుత్లీబౌలి చౌరస్తా వద్ద శ్రీరామ శోభాయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి శ్రీరామచంద్రుడు ఆదర్శమని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు శ్రీరాముడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బజరంగ్ సేన సభ్యులు, చురుకుగా పాల్గొని యాత్రను సమన్వయం చేస్తూ భక్తిపూర్వక వాతావరణంలో సజావుగా సాగడంలో విశేష కృషి చేశారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణి చేశారు. కార్యక్రమంలో మనోజ్ మెగల్గిద్ది, నరేష్, గణేష్ యాదవ్, నందు, వీరేష్, కొండారెడ్డి, గణేష్, భజరంగ్ సేన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి వైభవంలో శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

- మార్చ్29న ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు పిలుపు





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిబట్లలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయ పద్ధతుల్లో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, ఆలయ ప్రాంగణం అంతా భక్తి భావంతో నిండిపోయింది. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు పాల్గొనగా, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ప్రత్యేకంగా హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా వీక్షించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరామనవమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి, సాంప్రదాయ విలువలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. అదే విధంగా, ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అన్న దృక్పథంతో ఆదివారం (29-03-2026) ఉదయం 8:00 గంటలకు ఆదిబట్ల మున్సిపాలిటీ ప్రాంగణంలో తమ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ క్యాంప్‌లో 35 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ పాల్గొని బ్లడ్ టెస్ట్, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ వంటి ముఖ్య వైద్య పరీక్షలను ఉచితంగా చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని, సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# శ్రీ సీతారాముల ఆశీస్సులతో ఎలిమినేడులో ఘనంగా కల్యాణోత్సవం

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులు



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-ఎలిమినేడు గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి దంపతులుతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయి, "సీతారామ చంద్రార్పణమస్తు" అనే నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం అలరించింది. వేద మంత్రాల నాదం మధ్య అర్చకులు సంప్రదాయబద్ధంగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని నిర్వహించగా, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్య సందేశం ఇలా వినిపించింది: ధర్మాన్ని ఆచరించే వారు ఎల్లప్పుడూ విజయాన్ని పొందుతారు. సత్యం, న్యాయం, కరుణ మార్గంలో నడిచే వారిని శ్రీరాముడు కాపాడుతాడు."


ఈ దివ్య వాక్యాలు భక్తుల మనసుల్లో భక్తి భావాన్ని మరింతగా పెంచాయి. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ,"శ్రీ సీతారాముల కల్యాణం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, శాంతి, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని పెంపొందిస్తాయి" అని తెలిపారు.

ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు అన్నదానం కూడా ఏర్పాటు చేయగా, అందరూ ఆనందంతో స్వీకరించారు.

మొత్తానికి, ఎలిమినేడు గ్రామం భక్తి మయంగా మారి, శ్రీ సీతారాముల కృపాకటాక్షాలు అందరికీ లభించాలనే ఆకాంక్షతో ఈ మహోత్సవం ఘనంగా ముగిసింది.

## హయత్ నగర్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తి వైభవం



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 27:-హయత్ నగర్, శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ పరిధిలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలకు హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

డివిజన్‌లోని కమలానగర్, పద్మావతి కాలనీ, ముదిరాజ్ కాలనీ, తిరుమల కాలనీ, డిఫెన్స్ కాలనీ, సాయి సిద్ధార్థ కాలనీతో పాటు హయత్ నగర్ పాత హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన కళ్యాణ మహోత్సవాల్లో ఆయన పాల్గొని భక్తులతో కలిసి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."ధర్మో రక్షతి రక్షితః" అని శ్రీరాముడు బోధించిన సనాతన సత్యాన్ని స్మరించుకు ంటూ,' 'సత్యమే వేదం, రామ నామమే మార్గం" అనే భావనతో జీవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని తెలిపారు.


శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన ఆదర్శ పురుషుడని, ఆయన జీవితం మనకు సత్యం, న్యాయం, కర్తవ్యబద్ధతను నేర్పుతుందని అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనేది భక్తి, కుటుంబ విలువలు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర వేడుక అని పేర్కొన్నారు.

ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా మన సంప్రదాయాలను తరతరాలకు అందిస్తాయని, ముఖ్యంగా యువత పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు అరుణ్, బీజేవైఎం మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అఖిలేష్, ఉపాధ్యక్షులు ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవం, భక్తి పారవశ్యంతో మురిసిన అనాజ్‌పూర్ గ్రామం

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 27:-అనాజ్‌పూర్ గ్రామంలోని గాయత్రి నగర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామ ప్రజలకు కన్నుల పండుగగా నిలిచింది. ఈ పవిత్ర వేడుకకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, లాస్య రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలతో మార్మోగుతూ, భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొని సీతారాముల దివ్య కల్యాణాన్ని దర్శించి తరిచారు. ఈ సందర్భంగా పండితులు "ధర్మో రక్షతి రక్షితః" అని ఉపదేశిస్తూ, శ్రీరాముని జీవితం మనకు ధర్మమార్గంలో నడవాలని సూచిస్తుందని వివరించారు. అలాగే "శ్రీరామ నామమే శ్రేయో మార్గం" అని భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందించారు.





కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి ఆనందభరితులయ్యారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ మహోత్సవం ద్వారా గ్రామంలో ఐక్యత, భక్తి, సంప్రదాయాల పట్ల గౌరవం మరింత బలపడిందని పలువురు అభిప్రాయపడ్డారు. శ్రీ సీతారాముల కృపతో గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని భక్తులు కోరుకున్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# అయ్యో పాపం.. వివాహానికి వెళ్లి ప్రాణాలు కోల్పోయారు..



**కర్నూలు:** జిల్లాలో ఘోర విషాద సంఘటన చోటు చేసుకుంది. తుంగభద్ర నదిలో స్నానాలకు దిగి నలుగురు మృతిచెందారు. కర్ణాటక రాష్ట్రం కుల్దీ గ్రామానికి చెందిన 15 మంది కర్నూలు జిల్లా కందుకూరుకు వచ్చారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు వారంతా గ్రామానికి చేరుకున్నారు. పెళ్లి అనంతరం సరదాగా గడిపేందుకు కోసిగి మండలం ఆర్డీఎస్ ఆనకట్ట వద్దకు వారంతా వెళ్లారు. స్నానం చేసేందుకు 15 మందీ తుంగభద్ర నదిలోకి దిగారు.అయితే, లోతు ఎక్కువగా ఉండడం, ఈత రాకపోవడంతో పలువురు నదిలో కొట్టుకుపోయారు. అదృష్టవశాత్తూ కొంతమంది ప్రాణాలు రక్షించుకోగా.. ఈత రాక మునిగిపోయి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. వారిని ఉమావతి, రత్న మ్మ, మాంతేశ్, శివానంద్‌గా పోలీసులు గుర్తించారు.

# దారుణం.. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని రోకలి బండతో..

**అనంతపురం:** కల్యాణదుర్గం మండలం పాతచెరువు గ్రామంలో దారుణ ఘటన వెలుగు చూసింది. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని భర్తను అతి కిరాతకంగా హత్య చేసింది ఓ భార్య. ఏకంగా ఇంట్లోనే పూడ్చిపెట్టి పోలీసులకే షాక్ ఇచ్చింది. హత్య గురించి బయట చెప్తే చంపేస్తానంటూ పిల్లలనూ బెదిరించింది. ఎప్పటికైనా విషయం బయటపడుతుందన్న భయంతో నేరుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయింది. ఈ ఘటన జిల్లాలో ఇప్పుడు సంచలనంగా మారింది.

అసలేం జరిగిందంటే..కల్యాణదుర్గం మండలం పాతచెరువుకి చెందిన ఓ వ్యక్తికి కొన్నేళ్ల కిందట వివాహం జరిగింది. కొంతకాలం పాటు వారి కాపురం అన్యోన్యంగా సాగింది. వారికి కుమారుడు, కుమార్తె జన్మించారు. అయితే, సదరు మహిళకు గ్రామానికి చెందిన మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది.




దీంతో వారి మధ్య విబేధాలు తలెత్తాయి. ఈ విషయంపై తరచూ గొడవలు జరిగేవి. తాజాగా వారి మధ్య మళ్లీ వివాదం చెలరేగింది. ఇక భర్తను ఎలాగైనా అడ్డు తప్పించుకోవాలని ఆమె భావించింది. కఠిన నిర్ణయ తీసుకుంది. అతను నిద్రపోయిన సమయంలో రోకలిబండతో కొట్టి హత్య చేసింది. హత్య చేసిన సమయంలో పిల్లలనూ బెదిరించింది.విషయం బయటపెడితే ఇదే గతి పడుతుందని భయభ్రాంతులకు గురిచేసింది. అనంతరం ఇంటి ఆవరణలోనే భర్త శవాన్ని పాతిపెట్టింది.

# 1,01,001 బియ్యపు గింజలపై "రామ" నామం

**అమరావతి, మార్చి 27:**భారత దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా భక్తి వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో శ్రీరా మాలయాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి. ఈ క్రమంలోనే "ఆంధ్ర భద్రాద్రి"గా ప్రసిద్ధి చెందిన గొల్లలవ ామిడాడ శ్రీ కోదండ రామచంద్ర దమూర్తి ఆలయంలో దివ్య కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 16వ పర్యాయం 1,01,001 బియ్యపు గింజలపై రామనామ లిఖిత తలంబ్రాలు.. కళ్యాణ కొబ్బరికాయలు ప్రత్యేకంగా సిద్ధం చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రావ నామ లిఖిత యజ్ఞం..ఈ మహోత్సవంలో రామ నామ లిఖిత యజ్ఞం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మొత్తం లక్ష వెయ్యి ఒకటి (1,01, 001) బియ్యపు గింజలపై "రామ" అనే పవిత్ర నామాన్ని ఎటువంటి సూక్ష్మ పరికరాలు ఉపయోగించకుండా, కేవలం మార్కర్ పెన్నుతోనే రాయడం విశేషంగా మారింది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో లిఖించడం ఈ యజ్ఞానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. ఒక్కో



గింజపై స్పష్టంగా అక్షరాలు రాయడం ఎంత కష్టమైన పనో తెలిసినా, భక్తితో ఈ కార్యాన్ని పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ఈ అపూర్వ కృషిని కాకినాడ జిల్లా పెద్దపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, వ్యాయా మ దర్శకుడు నిర్వహించారు. తన భక్తి, ఏకాగ్రత, పట్టుదలతో ఈ యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేశానని ఆయన తెలిపారు. ఇది కేవలం కళ కాదు, శ్రీరాముడిపై తన అచంచల భక్తిని వ్యక్తపరచే మార్గమని కూడా పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం పరమ పవిత్రమైన రోజున ఈ రామనామ లిఖిత యజ్ఞం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఆ రోజు నుంచి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూజల అనంతరం బియ్యపు గింజలపై "రామ" నామాన్ని రాయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా అదే విధంగా ప్రారంభమై, ఎటువంటి అంతరాయం లేకుండా 16వ సారి విజయవంతంగా పూర్తయ్యిందని యువ రాజారెడ్డి తెలిపారు. శ్రీరామ కల్యాణానికి ఈ రామనామ తలంబ్రాలు ప్రత్యేకంగా వినియోగించనున్నారు. ఈ తలంబ్రాలు స్వీకరించడం ద్వారా భక్తులకు శుభం, ఐశ్వర్యం కలుగుతాయని విశ్వాసం ఉంది. అలాగే కళ్యాణ కొబ్బరికాయలను కూడా రామనా మంతో అలంకరించి సిద్ధం చేయడం ఆలయ ప్రత్యేకతగా నిలుస్తోంది. రామనామాన్ని ఒక్కసారి జపించినా పుణ్యం లభిస్తుందని విశ్వాసం. అలాంటిది లక్షకు పైగా గింజలపై రాయడం ద్వారా అపారమైన ఆధ్యాత్మిక శక్తి సృష్టించబడుతుందని భక్తులు నమ్ముతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా భక్తుల్లో భక్తి భావం మరింత పెరుగుతూ, ఆలయానికి విశేష గుర్తింపు తీసుకొస్తోంది.గొల్లలమామిడాడలో జరుగుతున్న ఈ రామనామ యజ్ఞం సంవత్స రానికి సంవత్సరం మరింత ప్రాచుర్యం పొందుతోంది.

# ఏపీ, తెలంగాణాకు కార్మికులకు గండంగా ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం

**అమరావతి, మార్చి 27:**ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా పశ్చిమాసియా దేశాలలో అనిశ్చితి నెలకొంది. ఇంధన ధరల పెరుగుదల, గ్యాస్, సిఎన్జి కొరత చిన్న మరియు భారీ పరిశ్రమలు అన్నింటిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఆయిల్ ధరల పెరుగుదల నేపథ్య ంలో అనేక పరిశ్రమలు ఇబ్బంది పడుతుంటే, గ్యాస్, సిఎన్జి కొరతతో సామాన్య కార్మికులు సైతం కష్టాలను అనుభవించక తప్పడంలేదు. ప్రస్తుతం ఆయిల్ మరియు గ్యాస్ ఆధారిత పరిశ్ర మలు మూతపడుతున్న పరిస్థితి కనిపిస ్తుంది.మూత పడుతున్న చిన్న, కుటీర పరిశ్రమలుఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటికే హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, బేకరీలు మూతపడుతున్నాయి. ఇండస్ట్రీకి సంబంధించిన అన్ని వ్యాపారాల మీద గ్యాస్ కొరత పిడుగు లాగా పడింది. దీని కారణంగా కార్మికులకు పని ఇవ్వలేమని ఫుడ్ ఇండస్ట్రీలో ఉన్న చిన్న, కుటీర పరిశ్రమలు కార్మికుల పనిని తగ్గిస్తున్నాయి.



వందల సంఖ్యలో చిన్న పరిశ్రమలు మూతఅంతేకాదు మౌలిక వసతులను కల్పించేందుకు, ప్రాజెక్టులు, రోడ్లు నిర్మించేందుకు పెద్ద పనులు చేసే కంపెనీలపైన ఐదు శాతం నుంచి 6 శాతం అదనపు భారం ఉంటుందని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే ఎక్కువగాడీజిల్ కొనుగోలు చేసే వారికి 20శాతం వరకు అదనపు భారం పడిందని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ లో అనేక ప్రాంతాలలో వందల సంఖ్యలో ఫుడ్ ఇండస్ట్రీ కి సంబంధించిన చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి.కార్మిక లోకం కష్టాలుగ్యాస్ కొరతతో వీటి మనుగడ ప్రశ్నార్థకంగా మారడంతో కార్మికుల పరిస్థితి గందరగోళంగా మారింది.మరోవైపు గ్యాస్ కొరత, అధిక ధరలు వెరసి షాపులు నిర్వహించడం కష్టంగా మారింది. ప్రతిరోజు గ్యాస్ సిలిండర్లు అవసరం ఉన్న వ్యాపారులు వారానికి ఒకటి కూడా దొరకకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ కారణంగా కార్మికులను కూడా తగ్గించుకున్న పరిస్థితి ఉంది. దీంతో కార్మిక లోకం పని లేక తినడానికి తిండి లేక నానా కష్టాలు పడవలసి వస్తుంది.తెలుగు రాష్ట్రాల్లో సామాన్యులపై యుద్ధ ప్రభావంబ్యాంకుల్లో రుణాలు, ప్రైవేట్ అప్పులతో ఇబ్బంది పడే కార్మికుల బ్రతుకు భారంగా మారుతుంది. కుటీర పరిశ్రమలపైన యుద్ధప్రభావం తీవ్రంగా ఉండడంతో దాని ప్రభావం సామాన్య ప్రజల జీవితాన్ని ఆగం చేస్తుంది. మరోవైపు ఎఅస్త్ర ఆటోలు, క్యాబ్ లు కూడా నిర్వహించలేని పరిస్థితుల్లో డ్రైవర్ల బ్రతుకు భారంగా మారుతుంది.

# త్వరలోనే విజయవాడ, అనంతపురంలో తలసేమియా సెంటర్లు: నారా భువనేశ్వరి




**చిత్తూరు, మార్చి 27:** కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిపర్యటన కొనసాగుతోంది. ఈరోజు(శుక్రవారం) కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహి ళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు.ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం చెప్పారు.

# రఘురామపై దాడి యత్నం..సొంత అడ్డాలోనే రాడ్లు, మేకులతో..



**అమరావతి, మార్చి 27:**ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ ృకృష్ణంరాజు ఇవాళ ఓ దాడి నుంచి తృటిలో తప్పించుకున్నాడు. తన సొంత నియోజకవర్గం ఉండి పరిధిలో ఉన్న ఓ రామాలయానికి వెళ్లి సందర్భంగా ఈ దాడి జరిగింది. రఘురామతో పాటు ఉన్న కూటమి నేతలకూ, స్థానికులకూ మధ్య జరిగిన వాగ్వాదం దాడుల వరకూ వెళ్లడంతో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. దీంతో పోలీసులు అప్రమత్తమై పలువురిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.ఉండి నియోజకవర్గంలో పరిధిలోకి వచ్చే ఆకివీడు పట్టణం పెదపేట రామాలయానికి వెళ్లిన డిప్యూటీ స్పీకర్ రఘురామను ఓ వర్గం అడ్డుకుంది. రామాలయానికి ఆయన వాహనాలు వెళ్లకుండా అడ్డుకోవడంతో రోడ్డుపైనే అవి నిలిచి పోయాయి. దీంతో రఘురామ కారు దిగి అక్కడికి వెళ్లారు. ఈ రామాలయం విష యంలో కొంతకాలంగా వివాదం నెలకొనడంతో రఘురామను స్థానికులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. అయితే వాగ్వాదం కాస్తా దాడుల వరకూ వెళ్లడంతో రాడ్లు, మేకులతో కొందరు ఆయనపై దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు సమా చారం. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు, స్థానికులు, ఆయన అనుచరులు అక్కడి నుంచి రఘురామను పంపేశారు. అనంతరం రఘురామపై దాడిని అడ్డుకున్న కూటమి నేతలపై దాడి చేశారు. కూటమి నాయ కులపై రాడ్లతో ఓ వర్గం నేతలు దాడి చేయ డంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. వీరిని అనంతరం ఆస్పత్రికి వెళ్లి రఘురామ పరా మర్శించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కొంతకా లంగా ఈ రామాలయం విషయంలో స్థాని కులతో రఘురామ గొడవ పడుతున్నారు.

# వ్యాపారవేత్తలుగా వడ్డెర్లు... ఇదే సీఎం సంకల్పం: మంత్రి సవిత



**అమరావతి, మార్చి 27:** నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభు త్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారన్నారు. వడ్డెర్ల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం సంకల్పించారని మంత్రి సవిత వెల్లడించారు.

కూటమితోనే వడ్డెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డె ఓబన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు.

మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్ల కేటాయింపు, 50 శాతం సీనరేజీ మినహాయింపు చర్యలపై వడ్డెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వడ్డెర్లు పాలాభిషేకం చేశారు.

# రాములవారి సేవలో శ్రీవారి సేవకులు, అరుదైన ఘట్టం కన్నుల పండువగా



**తిరుమల:**శ్రీరామ నవమి వేళ తిరుమలలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అటు వరుస సెలవులతో భక్తుల రద్దీ పెరిగింది. రద్దీకి అనుగుణంగా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. కాగా, శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుమలలోని శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్ర స్వామి ఉత్సవమూర్తులకు పుణ్యస్నానం, స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీవారి ఆలయం లోని రంగనాయకుల మండపంలోని ప్రత్యేక వేదికపై దేవేరులు ఆశీనులయ్యారు.

కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమ య్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ ఘట్టం నిర్వహించారు.

# వీళ్లా ఆలయ అధికారులు.. శ్రీరామనవమి నాడే "అశ్లీల నృత్యాల" బాగోతం

**నెల్లూరు:** దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా భక్తి వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా ల్లో శ్రీరామాలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి. ఇలాంటి పవిత్ర సమయ ంలో చోటుచేసుకున్న ఒక ఘటన ఏపీలో తీవ్ర చర్చకు దారి తీసింది. భక్తి, ఆచారాలు ప్రధానంగా ఉండాల్సిన వేళ, ఒక దేవస్థానం చైర్మన్‌కు సంబం ధించిన వివాదాస్పద వీడియో బయటకు రావడం సంచలనంగా మారింది.నెల్లూరు జిల్లాలో ఘటన... వైరల్ వీడియో కలకలంనె ల్లూరు జిల్లా పరిధిలోని చిల్లకూరు మండలం తమ్మిపట్నం వద్ద ఉన్న కోదండ రామస్వామి దేవస్థానం చైర్మన్ కోట సతీష్ యాదవ్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆయనతో పాటు మరికొందరు వ్యక్తులు ఓ మహిళతో కలిసి గెస్ట్ హౌస్‌లో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బట్టలు విప్పి డ్యాన్స్ చేయడం, అశ్లీలంగా ప్రవర్తించడం వంటి దృశ్యాలు ఉన్నాయని నెటిజన్లు చెబుతున్నారు.



ఈ ఘటనలో ముత్యాలమ్మ కనుపూరు దేవస్థానం మాజీ బోర్డు సభ్యుడు శివ కుమార్, అలాగే దువ్వూరు వినయ్ రెడ్డి వంటి వ్యక్తుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వీరంతా కలిసి గానా బజానా చేస్తూ, అసభ్యంగా ప్రవర్తించడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం బయటకు రావడంతో, ఇది కేవలం వ్యక్తిగత వ్యవహారం కాకుండా దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసే ఘటనగా భావిస్తున్నారు. ఈ ఘటనలో పేర్లు వినిపిస్తున్న వ్యక్తులు ువశ్రీబస్త్రబ చెందిన వారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ వ్యవహారం రాజకీయ రంగు కూడా దాల్చింది. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తీవ్రంగా ఎత్తిచూపుతుండగా, అధికార పార్టీ నేతలు కూడా వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీ పరువు బజారున పడుతోందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక దేవస్థానం చైర్మన్‌గా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యవహారాల్లో ఉండడం అనేది భక్తుల మనోభావాలను దెబ్బతీసే అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పదవుల నుంచి తొలగించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. అదేవిధంగా, దేవస్థానాల నిర్వహణలో ఉన్నవారి ప్రవర్తనపై కఠిన నియమాలు అవసరమని కూడా పలువురు సూచిస్తున్నారు. వీడియో వైరల్ కావడంతో సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. భక్తి స్థలాలకు సంబంధం ఉన్న వ్యక్తులు ఇలాంటి ప్రవర్తన చేయడం సరికాదని నెటిజన్లు విమర్శిస్తున్నారు.అంతే కాకుండా కొంతమంది దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని కోరుతున్నారు. ఈ ఘటన ఎప్పుడు జరిగింది? గెస్ట్ హౌస్ ఎక్కడిది? వీడియో నిజమా కాదా ముందుకొస్తున్నాయి.

# వంట గ్యాస్ కొరత వేళ కేంద్రం బిగ్ రిలీఫ్, తాజా ఆదేశాలు



**అమరావతి, మార్చి 27:** కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ కొరత వేళ రిలీఫ్ ఇచ్చేలా కార్యాచరణ అమలు చేస్తోంది. పెట్రో ఉత్పత్తుల పై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించింది. దీని ద్వారా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉంది. అదే విధంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని ఈ రోజు సాయంత్రం సమావేశం అవుతున్నారు. గ్యాస్ సరఫరా తో పాటుగా ధరల పైన పన్నుల అంశం పైనా చర్చించే ఛాన్స్ ఉంది. ఇక.. గ్యాస్ సరఫరా లేక హోటల్స్ మూతబడుతున్న వేళ కేంద్ర తాజా నిర్ణయం ఉపశమనంగా మారనుంది.వంట గ్యాస్ సరఫరా మెరుగుదల కోసం కేంద్రం వరుస చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా గ్యాస్ కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న పారిశ్రామిక రంగానికి ఊరటనిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. స్టీల్, ఆటోమొబైల్ వంటి కీలక రంగాల అవసరాలు తీర్చేలా రాష్ట్రాలకు కమర్షియల్ ఎల్పీజీ సరఫరాను మరో 20 శాతం కేంద్రం పెంచింది. ఈ నిర్ణయంతో మొత్తం కమర్షియల్ ఎల్‌పీజీ కేటాయింపులు 70 శాతానికి చేరుకున్నాయి. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పెట్రోలియం శాఖ లేఖ రాసింది. రాష్ట్రాలకు ప్రస్తుతం 50 శాతంగా ఉన్న కమర్షియల్ ఎల్పీజీ కోటాను మరో 20 శాతం కేంద్రం పెంచింది. అందులో భాగంగా ప్రీ క్రైసిస్ కోటా కింద రాష్ట్రాలకు కేటాయించిన 40 శాతాన్ని మరో 10 శాతం పెంచింది. కాగా.. అనేక రంగాలు వంట గ్యాస్ కొరత కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో హోటళ్ల పరిశ్రమ దెబ్బ తింది.కేంద్రం తాజా నిర్ణయంతోకాగా, ఇంటికి సరఫరా చేసే గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు లేవని ప్రభుత్వం చెబుతున్నా.. పలు ప్రాంతాల్లో గ్యాస్ సరఫరా సమస్యగా మారుతోంది. బుకింగ్ కోసం ఆయిల్ కంపెనీలు కొత్త గడువు నిర్దేశించాయి. సరఫరాలో మాత్రం జాప్యం చేస్తున్నాయి. ఫలితంగా వినియోగదారుల్లో ఆందోళన పెరిగిపోతుంది. గ్యాస్ ఏజెన్సీల వద్దకు సిలిండర్లతో వెళ్తున్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు విషయంలో కంపెనీలు సాఫ్ట్‌వేర్ లోనూ మార్పులు చేసాయి. బీపీసీఎల్, హెచ్పీసీఎల్ పంపిణీలో కొంత వరకు మెరుగ్గా ఉన్నా.. ఇండియాన్ ఆయిల్ కార్పోరేషన్ వంట గ్యాస్ సరఫరాలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇదే సమయంలో హోటల్ పరిశ్రమ పలు ప్రాంతాల్లో నిలిచి పోయింది. తమకు గ్యాస్ సరఫరా పెంచాలని హోటల్ యజమానులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక, ఇప్పుడు కేంద్రం కమర్షియల్ ఉత్పత్తి పెంచటంతో.. కొంత మేర ఉపశమనం దక్కే అవకాశం కనిపిస్తోంది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# పాపం.. అన్నామలై అన్ హ్యాపీ మొదటికే మోసం, పోటీకి దూరం



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సీట్ల పంపకంలో ఎన్డీఏ భాగస్వామి ఏఐఏడీఎంకే పైచేయి సాధి ంచింది. బీజేపీకి ఏ మాత్రం పట్టులేని దక్షిణ ప్రాంత జిల్లాల్లోని నియోజ కవర్గాలను కేటాం యించడంతో కమలదళం.. తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. బీజేపీ క్యాంప్ లో అసమ్మతి గళం తలెత్తింది. నాయ కులు బహిరంగంగానే విమర్శలు చేయడం మొదలు పెట్టారు. పార్టీకి కేటాయించిన 27 సీట్లలో 17 స్థానాలు దక్షిణ, డెల్టా జిల్లాల్లోనే ఉండటాన్ని తప్పుపడుతున్నారు.

గత స్థానిక, లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచిన చెన్నైలోని 16 నియోజకవర్గాలలో బీజేపీకి మైలాపూర్ సీటు మాత్రమే లభించింది. పెరంబూర్, సైదాపేట్ నియోజకవర్గాలను టీటీవీ దినకరన్ నాయకత్వంలోని ఎంఎంఎంకే కేటాయించింది. మిగిలిన అన్ని స్థానాలను కూడా ఏఐఏడీ తన వద్దే ఉంచుకుంది. ఇది బీజే పీకి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తోన్నారు. పైగా పెరంబూర్ లో టీవీకే చీఫ్ విజయ్ పోటీ చేసే అవకాశాలు లేకపోలేదు. గట్టి పట్టు ఉన్న కోయంబత్తూరులో గతంలో అడిగిన నియోజక వర్గాలు బీజేపీకి దక్కలేదు. దీంతో బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు కే అన్నామలై తెరమీదికి వచ్చారు. ఏఐఏడీఎంకేతో కుదిరిన సీట్ల పంప కాలు, నియోజకవర్గాల కేటాయింపు పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. అక్కడితో ఆగలే దాయన. ఈ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పు కోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ కేటాయింపును అనా ్యయమైన ఒప్పందంగా భావిస్తోన్నారు అన్నామలై. జాతీయ నాయకత్వానికి అసంతృప్తిని తెలిపారు. మిత్రపక్షాల సీట్ల కేటాయింపు తర్వాతే బీజేపీ వాటాను ఖరారు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోటీ చేయడానికి సుముఖతగా లేరని చెబుతున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో స్వగ్రా మమైన కరూర్ జిల్లాలోని అరవకురిచ్చి నుండి పోటీ చేసి డీఎంకే అభ్యర్థి చేతిలో ఓడిపో యారు. అలాగే అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు లేని 2024 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూరులో పరా జయం పాలయ్యారు. ఈసారి సింగ నల్లూ రు లేదా కవుండంపాలెం నియోజకవర్గాలను ఆశించారు. డీఎంకే ఆధీనంలో ఉన్న తిరుప్పూర్ సౌత్ నుండి పోటీ చేయమని బీజేపీ అగ్రనా యకత్వం ఆయనను ఒప్పించింది. ఇది అన్నా మలైచిని మరింత అసహనానికి గురి చేసింది. బీజేపీని బలోపేతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసినా కూడా అధిష్ఠానం పెద్దగా పట్టించుకోవట్లేదనే కోపంతో ఉన్నారని చెబుతు న్నారుఅన్నాడీఎంకే ప్రస్తుత వదులుకోలేదు.

# దేశంలో పెట్రోల్, గ్యాస్ స్టాక్.. రెండు నెలలే



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధం కొనసా గుతున్న ప్రస్తుత పరస్థితుల్లో ఎల్పీజీ గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక సమాచారాన్ని అందజేసింది. దేశంలో క్రూడా యిల్, పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ సరఫరా నిరంతరంగా కొనసాగ ుతుందని పెట్రో లియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ శుక్రవారం స్పష్టం చేసింది. తగినన్ని నిల్వలు ఉన్నాయని పేర్కొం ది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో తగినంత క్రూడ్ నిల్వలున్నాయని, రెండు నెలలకు ఇంధన సరఫరా రిజర్వ్ చేశామని తెలిపారు. శుద్ధి కర్మాగారాలు పూర్తి లేదా అంతకంటే ఎక్కు వ సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 20 శాతం పెరిగిందని ఆమె వివరిం చారు. ఉద్రిక్తతల వల్ల క్రూడ్ ఆయిల్, ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ సరఫరాకు ఆటంకం ఏర్పడి, అంతర్జాతీయ ధరలు పెరిగాయని గుర్తు చేశారు. దేశీయ సరఫరాలో స్థిరత్వం కోసం పలు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకు న్నామని సుజాత శర్మ స్పష్టం చేశారు. మధ్యప్రా పాచ్యంలో జరుగుతున్న సంఘర్షణ కారణంగా దేశీయ సరఫరాలు ప్రభావితం అయ్యాయని పేర్కొన్నారు. క్రూడ్ ధరలు పెరిగాయని, అంత ర్జాతీయ మార్కెట్లలో ఇతర ఉత్పత్తుల రేట్లు కూడా అధికం అయ్యాయని అన్నారు. ఈ పరిస్థి తిని సమర్థవంతంగా ఎదుర్కొనడానికి అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు .ఇప్పటికీ, తమ వద్ద తగినంత క్రూడ్ నిల్వలు ఉన్నాయని, రాబోయే రెండు నెలలకు సరిపడా సరఫరాలు అందుబాటులో ఉన్నాయని సుజాత శర్మ పేర్కొన్నారు. ఎల్పీజీ, పీఎన్‌జీకి సంబంధించి పరిస్థితి మరింత మెరుగ్గా ఉందని తెలిపారు. ఆయిల్ రిఫైనరీలో 100 శాతం, అంతకంటే ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తు న్నాయని అన్నారు. ఎల్పీజీ దిగుమతులపై 90 శాతం వరకు హోర్ముజ్ జలసంధి ద్వారా ఆధా రపడటంతో, ప్రభుత్వం దేశీయ వినియో ాగదారులకు ప్రాధాన్యతనిచ్చిందని శర్మ వివరించారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా మార్చి 14 నుండి సుమారు 30,000 టన్నుల వాణిజ్య ఎల్పిజి సరఫరా చేశామని, రెస్టారెంట్లు, ధాబా లు, హోటళ్లు, పారిశ్రామిక క్యాంటీన్లు, వలస కార్మికులు, అలాగే స్టీల్, ఆటోమొబైల్, టెక్స్‌టైల్స్, రసాయనాలు, ప్లాస్టిక్స్ వంటి కీలక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. వలస కార్మికులకు దాదాపు 30,000 అయిదు కిలోల సిలిండర్లు స్పష్టం చేశారు.

# అన్నాడీఎంకే-బీజేపీ సీట్ల షేరింగ్‌పై అన్నామలై అసంతృప్తి.. పోటీకి దూరంగా ఉండే అవకాశం




**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ-అన్నాడీఎంకే మధ్య సీట్ల పంప కాలపై బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల ఒప్పం దంలో భాగంగా బీజేపీకి కేటాయించిన నియో జకవర్గాలపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ ఢిల్లీలోని పార్టీ అధిష్ఠానానికి లేఖ రాసి నట్టు ఆ వర్గాలు తెలిపాయి. బీజేపీ తేలిగ్గా గెలిచే కినితుకడవు నియోజకవర్గంతో సహా పలు నియోజకవర్గాలను అన్నాడీఎంకే కేటాయిం చలేదని అన్నామలై ఆ లేఖలో పేర్కొన్నట్టు తెలు స్తోంది. తమిళనాడు ఎన్నికల్లో తాను పోటీ చేసేది లేదని కూడా పార్టీ అధిష్ఠానానికి తెలియజేసినట్టు చెబుతున్నారు. సీట్ల పంపకాల ఒప్పందంపై కినితుకడవు నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలు గురువారంనాడు నిరనస ప్రదర్శన కూడా నిర్వహించారు.

# అమితాబ్ బచ్చన్ మెచ్చిన ఆఫీసర్.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయింది



**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్‌లో ఒకప్పుడు టెలివిజన్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి(కేబీసీ)' ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహిళా తహశీల్దార్ ఇప్పుడు భారీ అవినీతి కుంభకోణంలో అరెస్ట్ కావడం సంచలనం సృష్టిస్తోంది. వరద సహాయక నిధుల్లో జరిగిన రూ.2.5 కోట్ల గోల్‌మాల్‌కు సంబంధించి ఆమెను బరోడా పోలీసులు గురు వారం అరెస్ట్ చేశారు. 2021లో బరోడా తహసీల్ పరిధిలో జరిగిన వరద సహాయక నిధుల పంపిణీలు అక్రమాలకు పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. గ్వాలియర్‌లోని ఆమె ను నివాసం నుంచి పోలీసులు అదుపులోకి తీసుకుని.. కోర్టులో హాజరుపరిచిన అనంతరం శివపురి జైలుకు తరలించారు. వరద సహాయక నిధుల కుంభకోణం2021లో మధ్యప్రదేశ్‌లో సంభవించిన వరదల సమ యం లో బాధితులకు అందజేయాల్సిన సహా యక నిధులను తప్పుడు బ్యాంక్ ఖాతాలకు మళ్లించి భారీ ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ కుంభకోణం విలువ సుమారు రూ.2.5 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 22 మంది రెవెన్యూ అధికారులు, మరో తహశీల్దార్‌తో సహా పలువురిని అరెస్ట్ చేశారు. మొత్తం 110 మం దిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆమె అప్పీళ్లను తిరస్కరించిన న్యాయస్థానాలుఅమితా సింగ్ తోమర్ ఈ కేసు నుంచి తప్పించుకోవడానికి గతం లో హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్ర యించి ముందస్తు బెయిల్ కోసం ప్రయతి ్నంచారు. అయితే ఆమె అప్పీళ్లను కోర్టులు తిరస్కరించాయి. అప్పటి నుంచి ఆమె విధులకు గైర్హాజరవుతూ అజ్ఞాతంలో ఉన్నారు. విజయపూర్ తహశీల్దార్‌గా ఉన్న ఆమెను బుధవారం కలెక్టర్ అర్పిత్ వర్మ విధుల్లో నుంచి తొలగించారు. అనంతరం పోలీసులు ఆమె ఆచూకీ కనిపెట్టి గ్వాలియర్‌లో అరెస్ట్ చేశారు. కేబీసీ ద్వారా దేశవ్యాప్త గుర్తింపుఅమితా సింగ్ తోమర్ గతంలో అమితాబ్ బచ్చన్ హోస్ట్ చేసిన 'కౌన్ బనేగా కరోడ్‌పతి(కేబీసీ)' షోలో పాల్గొని రూ.50 లక్షలు గెలుచుకున్నారు. ఆ సమ యంలో ఓ ప్రభుత్వ అధికారిణిగా ఆమె చూపిన ప్రతిభకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. అటువంటి ఆఫీసర్ మారింది.

# అత్తపై వ్యామోహం.. మామకు ఫుల్లుగా బీర్లు తాగించి..



**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే ఓ దారుణమైన ఘటన చోటుచేసుకుంది. అత్తపై వ్యామోహం పెంచుకున్న ఓ అల్లుడు తన సొంత మేన మామనే కిరాతకంగా హత్య చేసిన ఘటన ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. అత్తపై మోజు పెంచుకుని మామ తన కోరికకు అడ్డుగా ఉన్నాడని భావించిన ఓ మేనల్లుడు.. మామనే అతి దారుణంగా హతమార్చి, దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. కానీ పోలీసుల చాకచక్యం ముందు అతని పాచికలు పారకపోవడంతో కటకటా లపాల య్యాడు. గుట్టు వీడిందిలా.. ఈ కథ మార్చి 13వ తేదీ రాత్రి రాంపూర్ జిల్లా సైదానగర్ ప్రాంతంలో ప్రారంభమైంది. ఆ రోజు రాత్రి రోడ్డు పక్కన ఓ వ్యక్తి మృతదేహం, దానికి సమీ పంలోనే పడి ఉన్న మోటార్ సైకిల్ కనిపిం చాయి. పైకి చూడటానికి ఇది ఓ సాధారణ రోడ్డు ప్రమాదంలా అనిపిం చినప్ప టికీ.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులకు కొన్ని అనుమానాలు కలిగాయి. మృతుడి మెడ, ముఖంపై ఉన్న గాయాలు ప్రమాదంలో తగిలి నవి కావని పోలీసులు ప్రాథమికంగా గుర్తిం చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించగా.. ఆ వ్యక్తి గొంతు నులిమి చంపబడ్డాడని పోస్టుమార్టం రిపోర్టులో స్పష్టమైంది. దీంతో పోలీసులు ఇది ముమ్మాటికీ హత్యేనని నిర్ధారించుకుని దర్యాప్తును ముమ్మరం చేశారు. హత్య వెనుక అసలు కారణం ఇదే.. పోలీసుల విచారణలో నివ్వెరపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ దారుణానికి ఒడిగ ట్టింది మరెవరో కాదు.. మృతుడికి స్వయానా మేనల్లుడు అయ్యే వీరేంద్ర అని తేలింది. వీరేంద్ర తన అత్తపై (మామ భార్య) వ్యామోహం పెంచుకున్నాడు. ఎలాగైనా ఆమెను దక్కించుకోవాలనే పిచ్చితో ఉన్న వీరేంద్రకు.. తన మామ ఒక పెద్ద అడ్డుగోడలా కనిపిం చాడు. మామ ప్రాణాలు తీస్తేనే అత్తను సొంతం చేసుకోవచ్చని భావించిన అతను తన స్నేహితుడు జితేంద్ర అలియాస్ ఛోటూతో కలిసి ఈ కిరాతక ప్లాన్ వేశాడు. రక్తసంబంధం కంటే తన అక్రమ సంబంధానికే ప్రాధాన్యత ఇచ్చి మామను మట్టుబెట్టాలని నిర్ణయిం చుకు న్నాడు. సినీ ఫక్కీలో ప్లాన్.. బీర్ తాగించి గొంతు నులిమి.. రాంపూర్ ఏఎస్పీ అనురాగ్ సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నిందితులు ఈ హత్యను అత్యంత పక్కాగా, సినీ స్టైల్‌లో ప్లాన్ చేశారు. పథకం ప్రకారం వీరేంద్ర తన మామను రాత్రివేళ పొలాల్లోకి తీసుకెళ్లాడు. అక్కడ అతనికి మాటలతో మాయ చేస్తూ విపరీతంగా బీర్లు తాగించాడు. మామ పూర్తిగా మద్యం మత్తులోకి వెళ్లి, తనను తాను కాపాడుకోలేని స్థితికి చేరుకున్నాక.. వీరేంద్ర తన స్నేహితుడితో కలిసి దాడి చేశాడు. తన వద్ద ఉన్న మఫ్లర్‌ను మామ మెడకు చుట్టి గట్టిగా లాగి ప్రాణాలు తీశాడు. మామ కళ్లముందే గాలి ఆడక కొట్టుకుంటున్నా కనికరం లేకుండా హతమార్చాడు.


రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయ త్నం.. హత్య చేసిన తర్వాత పోలీసుల నుంచి తప్పించుకోవడానికి నిందితులు మరో తెలివైన ప్లాన్ వేశారు. చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని మోటార్ సైకిల్‌పై కూర్చోబెట్టి, రోడ్డు పక్కకు తీసుకెళ్లారు. అక్కడ బైక్, మృతదేహాన్ని ఒక పద్ధతి ప్రకారం పడేసి.. అది చూసేవారికి బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదం జరిగినట్లుగా భ్రమ కలిగించేలా సీన్ క్రియేట్ చేశారు. సాక్ష్యాలను మాయం చేసి, తాము ఏమీ ఎరుగనట్లు అక్కడి నుంచి పరారయ్యారు.

# అద్భుతం నుదుటిన సూర్య తిలకం, బాలరాముడికి భానుడి వందనం



**అయోధ్య:** అయోధ్య గడ్డపై బాలరాముడు కొలువుదీరిన వేళ, నేడు శ్రీరామనవమి పర్వదినాన మరోసారి అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. కోట్లాది మంది భక్తుల కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసిన ఆ 'సూర్య తిలక' ఘట్టం భక్తజనాన్ని పరవశి ంపజేసింది. మధ్యాహ్నం సరిగ్గా అభిజిత్ లగ్నంలో, సూర్యభగవానుడు తన కిరణాలతో తన వంశ అంకురమైన రామ్‌లల్లా పాదాలను కాక, నేరుగా నుదుటిని తాకుతూ 'దివ్య తిలకాన్ని' దిద్దారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన భక్తులు 'జై శ్రీరామ్' నినాదాలతో అయోధ్యాపురిని మారుమోగించారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, ప్రాచీన ఆధ్యాత్మిక సంప్ర దాయం మేళవించిన ఈ అద్భుత ప్రక్రియలో భాగంగా.. సరిగ్గా మధ్యాహ్నం వేళ సూర్యకిరణాలు ఆలయ శిఖరం నుంచి దర్పణాల ద్వారా ప్రయాణించి బాలరాముడి విగ్రహం నుదుటిపై కేంద్రీకృత మయ్యాయి. సుమారు కొన్ని నిమిషాల పాటు రామ్ లల్లా ఫాలభాగం సూర్యతేజస్సుతో ధగధగలా డిపోం యింది. ఈ అద్భుత వేడుకను ప్రధాని నరేంద్ర మోడీ వీక్షించి, భక్తిపా ారవశ్యంలో మునిగి పోయారు. రామ్‌లల్లాకు ప్రార్థనలు సమర్పిస్తూ, ఈ ఘట్టం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఆయన అభివర్ణించారు. అబ్బురపరిచే సాంకే తికత: గేర్ టీత్ మెకానిజంఈ సూర్య తిలక ఘట్టం వెనుక భారతీయ శాస్త్రవేత్తల అద్భుత మేధస్సు దాగి ఉంది. గడియారంలోని ము ల్లులు తిరిగేందుకు ఉపయోగించే 'గేర్ టీత్ మెకానిజం' తరహా పరిజ్ఞానాన్ని ఇక్కడ వినియో గించారు. సూర్యకాంతిని గ్రహించే అద్దం 365 రోజులూ స్వల్పంగా కదులుతూ ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేక పరికరాలను అమర్చారు. ఏటా శ్రీరా మనవమి వచ్చే కాలాన్ని అత్యంత కచ్చిత ్త్వంతో గణించి, సరిగ్గా ఆ రోజున సూర్యక ిరణాలు రామ్‌లల్లా నుదుటిపై పడేలా ఈ వ్యవస్థను రూపొందించారు. ఈ వేడుక దైవిక ఆశీర్వాదాలకు చాటిచెప్పింది.

# ఇంధన సమస్యల పర్యవేక్షణకు కేంద్ర మంత్రులతో కమిటీ



ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.1 0గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసా గుతున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యా ప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తు న్నాయని, అన్ని పేర్కొంది.

# సంచలన తీర్పు.. పెళ్లైన పురుషుడు సహజీవనం చేయటం తప్పు కాదు..



**అలహాబాద్:** అలహాబాద్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. పరస్పర అంగీకారంతో పెళ్లైన పురుషుడు, వయోజనురాలైన (మేజర్) మహిళతో సహజీవనం చేయటం తప్పుకాదని, సదరు పురుషుడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవటం కుదరదని కోర్టు తేల్చి చెప్పింది. పౌరుల హక్కులను పరిరక్షించేందుకు తాము తీసుకునే చర్యలు సామాజిక అభిప్రాయం లేదా నైతికతకు లోబడి ఉండవని స్పష్టం చేసింది. ఉత్తర ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌కు చెందిన ఓ పెళ్లైన పురుషుడు, పెళ్లి కాని అమ్మాయి సహజీవనం చేస్తున్నారు. యువతి తల్లి ఆ జంటపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు వారిపై కేసు ఫైల్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ కేసును కొట్టి వేయాలంటూ జంట అలహాబాద్ కోర్టును ఆశ్రయించింది. కోర్టులో క్రిమినల్ రిట్ పిటిషన్ వేసింది. జంట వేసిన రిట్ పిటిషన్‌పై కోర్టు తాజాగా విచారణ జరిపింది. జంటకు మద్దతుగా తీర్పును వెలువరించింది. నైతికత వేరు చట్టం వేరని కోర్టు పేర్కొంది. జంటను అరెస్ట్ చేయవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. యువతి కుటుంబసభ్యుల నుంచి జంటకు ఎలాంటి హానీ కలుగకుండా చూసుకోవాలని కూడా ఆదేశించింది. జంట ఇంటికి వెళ్ల వద్దని యువతి కుటుంబసభ్యులకు సూచించింది.

# దివ్యాంగుల ప్రతిభకు పట్టం: రూ. 5 లక్షలు గెలుచుకునే ఛాన్స్.. అప్లై చేసుకోండిలా




**న్యూఢిల్లీ:** యూత్4జాబ్స్ ఫౌండేషన్‌కు చెందిన 'నాట్ జస్ట్‌ఆర్ట్' విభాగం, అదానీ గ్రీన్‌ఎక్స్ టాక్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకమైన "గ్లోబల్ ఎబిలిటీ ఫోటోగ్రఫీ ఛాలెంజ్ 2026" ఐదో ఎడిషన్‌ను అధికారికంగా ప్రారంభించింది. దివ్యాంగుల్లో దాగి ఉన్న అసాధారణమైన ఫోటోగ్రఫీ నైపు ణ్యాలను ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ పోటీ ప్రధాన లక్ష్యం. విభిన్న ప్రతిభా వంతులు తమ వ్యక్తిగత దృక్పథాలను, జీవితా నుభవాలను కెమెరా కంటి ద్వారా ఆవిష్క రించేందుకు ఇది ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోంది. ఈ పోటీలో పాల్గొనడానికి ఎటు వంటి ప్రవేశ రుసుము లేదు, ఇది పూర్తిగా ఉచితం. అంతర్జాతీయ గుర్తింపు, గత విజయాలుఈ ఫోటోగ్రఫీ ఛాలెంజ్ గత నాలుగు ఎడిషన్లలో అద్భుతమైన స్పందనను మూటగ ట్టుకుంది. ఇప్పటివరకు 30కి పైగా దేశాల నుంచి సుమారు 50,000 మంది ఫోటో గ్రాఫర్‌లు ఈ వేదికపై తమ ప్రతిభను చాటు కున్నారు. దాదాపు 8 మిలియన్ల మందికి ఈ కార్యక్రమం చేరింది. గతంలో ఈ పోటీల్లో ఎంపికైన ఉత్తమ చిత్రాలను జపాన్, దుబాయ్ వంటి అంతర్జాతీయ నగరాల్లో ప్రదర్శించడం విశేషం. ఈ ఏడాది కూడా ఔత్సాహిక, ప్రొఫె షనల్ దివ్యాంగ ఫోటోగ్రాఫర్లు తమ సృజ నాత్మక కథనాలను ప్రపంచానికి తెలియ జేయడానికి ఆహ్వానితులుగా ఉన్నారు. నిర్వాహకుల సందేశ ంయూత్4జాబ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, సీఈవో మీరా షెనాయ్ మాట్లాడుతూ.. సరైన తెలిపారు.

# మంత్రి వీడియో వైరల్.. 'మహా' రాజకీయాల్లో దుమారం



**మహారాష్ట్ర:** రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎన్సీపీ నేత, ఆహార, ఔషధ నియ ంత్రణ శాఖ మంత్రి నరహరి జిర్వాల్ తన అధికారిక నివాసంలో ఓ మహిళా ట్రాన్స్‌జ ెండర్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన ఓ వీడి యో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుత ోంది. ఈ వీడియోపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది అశ్లీలమైన, అనైతిక ప్రవర్తన అని ఆరోపించింది. సదరు మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అయితే.. ఈ ఆరోపణలను జిర్వాల్ తీవ్రంగా ఖండించారు. కొందరు వ్యక్తులు కావాలనే వీడియోను మార్ఫింగ్ చేసి, తనను బ్లాక్‌మెయిల్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని చెప్పారు. ఆ వీడియోలోని వ్యక్తి తనకు ఐదేళ ్లుగా తెలుసని ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియోపై నరహరి సోదరుడు ఎన్సీపీ నేత రవి యాదవ్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ వెనుక పలువురు కీలక నేతలున్నారన్నారు. ట్రాన్స్‌జెండర్ కోటాలో ఎమ్మెల్సీ సహా పలు కీలక పదవులు పొందేందుకే ఈ రకంగా కుట్రలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. నరహరినే కాదు.. గతంలో తననూ ఇదే తరహాలో ఓ ట్రాన్స్‌జెండర్ బెదిరించారని గుర్తుచేశారు రవి. ఇక.. ఎన్సీపీ నేత అమోల్ మిత్కరి మాత్రం ఈ వీడియోను పూర్తి రాజకీయ కుట్రగా అభివర్ణించారు. 'ఈ వీడియో చాలా పాతది. అసెంబ్లీ సెషన్ చేస్తున్నారు.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 ROAD NO 2 MADHRA NAGAR MANSURABAD LBNAGAR R R DIST , TELANGANA,
Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876